




డి.పోచంపల్లి లేక్ఐడి నెం.2831 ఈర్లకుంట ఎఫ్‌టిఎల్ కోఆర్డినేట్స్..




డి.పోచంపల్లి ఈర్లకుంట చెరువు కెడస్ట్రల్ మ్యాప్..


# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం | 13 మే 2025 | పేజీలు 8


# చెరువులో- ప్రభుత్వ భూమిలో...

# ఇంటి నెంబర్‌లు

## బీఆర్ఎస్ హయాంలోనే..! ఓ కాంగ్రెస్ నేతకు 10 ఇంటి నెంబర్‌లు జారీ..

లిదొరికితేనే దొంగలు..! లేకపోతే అందరూ దొరలే..! దుండిగల్ మున్సిపాలిటీలో ఇంటి నెంబర్‌ల కేటాయింపు అధికారుల చేతివాటానికి నిదర్శనం.. పరిపాలనా సౌలభ్యం కోసం గ్రామపంచాయతీలను ఒకటిగా చేసి మున్సిపాలిటీలుగా ఆవిర్భావం చెందినా "పెనం పైనుండి పొయ్యి"లో పడిన చందంగా తయారైంది.. టిజి-బిపాస్ చట్టాన్ని కూడా ఈ మున్సిపాలిటీలో నిర్వీర్యం చేస్తున్నారు.. ఇదొక్కటే కాదు ప్రస్తుతం తెలంగాణలో ఏ మూల చూసినా అధికార యంత్రాంగం తీరు అవినీతి మయంగా తయారైంది.. చివరికి ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ కూడా రూ.70 లక్షలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు దొరికిన ఘటన నిన్ననే వెలుగులోకి వచ్చింది.. మరోవైపు విద్యుత్, ఇరిగేషన్, హెచ్ఎండిఏ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల్లో కింది స్థాయి నుండి పైస్థాయి వరకు ఆదాయానికి మించి అదనపు ఆస్తులు ఉన్నాయనే ఆరోపణలతో ఏసిబి సోదాలు చూస్తూనే ఉన్నాం.. వీరిపై తక్షణ, శాశ్వత చర్యలు లేకపోవడం, వరంగా మారింది.. కొందరు రెండు సార్లు అనిశా అధికారులకి పట్టుబడిన అధికారులు సైతం మళ్ళీ విధుల్లో కొనసాగుతున్నది కూడా చూస్తున్నం.. తెలంగాణలో పాలకులు ప్రభుత్వ ఉచిత పథకాలు అమలుకై పాకులాడటం లోనే నిమగ్నమై పోగా..! గత పదేళ్ళుగా గల్లీ నాయకులకు సైతం అధికారులపై పెత్తనం అప్పగించారు.. "అడ్మినిస్ట్రేషన్" వ్యవస్థను కూడా చిన్నాభిన్నం చేశారనే విమర్శలు లేకపోలేదు.. అప్పుడు ఇప్పుడు బికారీలను కూడా కుబేరులను చేసిన ప్రభుత్వ భూముల కబ్జాల కట్టడిలో యంత్రాంగం విఫలమైంది అనడంలో అతిశయోక్తి కాదు..లి

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 12:

డి.పోచంపల్లి సర్వే నెం.156 ప్రభుత్వ భూమిలో 4 ఇంటి నెంబర్‌లు..





-2లో

- దుండిగల్ మున్సిపాలిటీలో.. అధికారుల చేతివాటం బట్టబయలు..?
- దొమ్మర పోచంపల్లి సర్వే నెం.158 పట్టా భూమి పత్రాలకు 4 అసెస్మెంట్‌లు..
- అవే ఇంటి నెంబర్‌లతో సర్వే నెం.156 ప్రభుత్వ భూమి ఆక్రమణ..
- సర్వే నెం.156లో ఇంటి నెంబర్‌లు "డి యాక్టీవేట్" చేశామని బుకాయింపు..
- మూడేళ్ళుగా ప్రభుత్వ ఖాళీ స్థలాలకు ఇంటి పన్ను చెల్లింపులు..
- డి.పోచంపల్లి గ్రామ పరిధిలోని "ఈర్లకుంట" లేక్ఐడి నెం.2831లో 5 ఇంటి నెంబర్‌లు..
- ఇండ్లు లేకపోయినా ఇంటి నెంబర్‌లకు బిల్ కలెక్టర్ అసెస్మెంట్..
- సర్వే నెం.158లో ప్లాట్ నెంబర్ 85 పేరుతో ఓ వ్యక్తికి నోటరీ పత్రాలకి అసెస్మెంట్..
- నోటరీతో మున్సిపల్ ఇంటి నెంబర్.. ఇంటి నెంబర్‌తో మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్
- అధికారులకు తెలియకుండా.. బిల్‌కలెక్టర్‌లకి సాధ్యమేనా..?

## ఒవైసీ కూడా మద్దతిచ్చారు.. కానీ మోదీ 'ఎక్స్' ద్వారా యుద్ధ విరమణ ఎందుకు చేయాల్సి వచ్చింది?

- కేంద్ర ప్రభుత్వ యుద్ధ విరమణపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు
- ప్రధాని మోదీ వైఖరిని తప్పుబట్టిన వైనం
- సైనికుల పోరాటం వృధా అయ్యిందని, దేశ సార్వభౌమత్వం ప్రశ్నార్థకమని వ్యాఖ్య
- యుద్ధ విరమణపై పార్లమెంటులో చర్చ జరపాలని డిమాండ్

హైదరాబాద్ పెన్ పవర్: కేంద్ర ప్రభుత్వం తీసుకున్న యుద్ధ విరమణ నిర్ణయంపై, ముఖ్యంగా దానిని ప్రకటించిన తీరుపై తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. దేశమంతా సైన్యానికి అండగా నిలిచిన కీలక సమయంలో,

-3 లో



## కాళేశ్వరం పుష్కర ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలి



హైదరాబాద్ పెన్ పవర్: కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. పుష్కరాలు ప్రారంభమయ్యేందుకు మరో మూడు రోజులు మాత్రమే ఉంది..అన్ని పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. కుంభమేళా తరహాలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలను నిర్వహిస్తామన్నారు ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ప్రధాని మోదీ, అమిత్ షాకు పుష్కరాలకు రావాల్సిందిగా ఆహ్వానం పంపిస్తామన్నారు. మోదీ తప్పకుండా కాళేశ్వరం వచ్చి సరస్వతి పుష్కరాల్లో త్రివేణి సంఘంలో పుణ్యస్నానాలు

-3 లో

# చెరువులో-ప్రభుత్వ భూమిలో.. ఇంటి నెంబర్‌లు..




లేక్‌ఐడి నెం.2831 చెరువులో భారీ షెడ్డుతో పాటు..ప్రీకాస్ట్ ఫెన్సింగ్‌కి ఇంటి నెంబర్‌ల కేటాయింపు..



సర్వే నెంబర్ 158 వెంచర్‌లో రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ.. నోటరీతో మున్సిపల్ ఇంటి నెంబర్.. ఇదే..

## సర్వే నెం.156 ప్రభుత్వ భూమిలోనూ ఇంటి నెంబర్‌లు..

ఇందుకలడు, అందులేడని, సందేహం వలదు, ఎందందు వెతికినా, అందందు సంబంధిత అధికారుల ప్రమేయం ఉంటుందని..! దుండిగల్ మున్సిపల్ అధికారులు సర్కారు భూమిలోనూ ఇంటి నెంబర్‌లు జారీచేసి తమ సత్తా చాటుకున్నారు.. దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం.158 పట్టా భూమితో పాటు సర్వే నెం.156 ప్రభుత్వ అసైన్డ్ భూమిని కలిపి కొన్నేండ్ల క్రితం వెంచర్ నిర్మాణం చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. డాక్యుమెంట్‌లు మొత్తం సర్వే నెం.158 పట్టా భూమిపైనే రిజిస్ట్రేషన్‌లు చేశారు.. కానీ 156 ప్రభుత్వ భూమిలోనే మిగతావారికి ప్లాట్‌లు చూపించారు.. అప్పట్లో తెలియక కొనుగోలు చేసినవారు ఇప్పటికీ పదుల సంఖ్యలో రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నప్పటికీ..! 158లో ఖాళీస్థలం లేక..! పలుకుబడితో ప్రభుత్వ భూమి 156లో తిష్ట వేశారు..

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ మున్సిపాలిటీపై మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్.. పర్యవేక్షణా లోపం స్పష్టంగా కనిపిస్తుంది.. "తిలాపాపం తలాపిడికెడు" అన్న చందంగా ఎవరి వాటా వారు పుచ్చుకుని చెరువుల్లో, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా అసెస్మెంట్‌లు చేస్తున్నారని తేటతెల్లం అయింది.. దొమ్మర పోచంపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమిలో కొన్ని, చెరువులో మరికొన్ని వక్రమార్గంలో ఇంటి నెంబర్‌లను కేటయించిన విషయం తెలిసినప్పటికీ..! మున్సిపల్ ఆర్వో, కమిషనర్‌కి సమాచారం అందజేసినా రద్దు చేయకుండా కాలయాపన చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.. మరోవైపు పై అధికారులకి తెలియకుండా, స్థానిక బిల్ కలెక్టర్‌కి ఇదంతా సాధ్యమేనా..? దుండిగల్ మున్సిపాలిటీలో ఇప్పటికే "టిజి-బిపాస్" చట్టాన్ని చుట్టంగా మలుచుకుని, టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ కట్టడాలకు బహిరంగంగా సహకరిస్తున్న మున్సిపల్ అధికారులు.. ఒక్క దొమ్మర పోచంపల్లి గ్రామ పరిధిలోనే అక్రమంగా 10 ఇంటి నెంబర్‌లు జారీచేసిన వ్యవహారంలో ఎవరిని బాధ్యులుగా చేస్తారో చూడాలి.. సంబంధిత బిల్ కలెక్టర్‌తో ఇతర అధికారులు చేతులు కలిపి ఈ సాహసానికి ఒడికట్టారా..? లేక పై అధికారులను, బిల్ కలెక్టరే తప్పుదోవ పట్టించి గుట్టు చప్పుడు కాకుండా అసెస్మెంట్ ప్రక్రియ ముగించేశారా..? ఒకే వ్యక్తి ప్రమేయం, సిఫార్సులతో ఈ 10 ఇంటి నెంబర్‌ల కేటాయింపులో ఇంకా ఎవరైనా సిఫార్సులు చేశారా..? బీఆర్ఎస్ హయాంలోనే, మూడేళ్ళ క్రితం ఈ ఇంటి నెంబర్‌ల బాగోతంలో ఓ బీఆర్ఎస్ నేత అండతో, కాంగ్రెస్ నేతకు, మున్సిపల్ అధికారులు సహకరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. సంబంధిత కాంగ్రెస్ నేత ప్రస్తుతం, ఇంటి నెంబర్‌ల రద్దుకు అడ్డు పడుతున్నట్లు అనధికారిక సమాచారం..

**సర్వే నెం.158 పట్టాభూమి వెంచర్‌లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లే ఉన్నప్పటికీ..! ప్లాట్ నెంబర్ 85 పేరుతో రెండేళ్ళ క్రితం ఓ వ్యక్తి పేరుమీద నోటరీ డాక్యుమెంట్ చేసి మున్సిపల్‌ను సంప్రదించి, ఇంటి నెంబర్ పొందడం, ఆ ఇంటి నెంబర్‌తో మరో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు చేయడం స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. బయటపడిన అక్రమ అసెస్మెంట్‌లు ఈ 10 మాత్రమేనా..? బయటకు రానివి ఇంకెన్ని ఉన్నాయోనని స్థానికులు అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు..**

## ఇంటి నెంబర్‌లు ఇచ్చిన 4 అక్రమ నిర్మాణాలు కూల్చివేత..

అయితే పట్టాభూమి పత్రాలతో ప్రభుత్వ భూమిలో నిర్మించిన నాలుగు అక్రమ కట్టడాలకు ఇంటి నెంబర్‌లు జారీచేసిన విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు..! 2023 ఏప్రిల్ నెలలో అప్పటి తహశీల్దార్ పద్మప్రియ ఆదేశాలతో 4 అక్రమ కట్టడాలను 2023 ఏప్రిల్ 9న రెవెన్యూ సిబ్బంది కూల్చివేశారు.. ఇంటి నెంబర్‌లను కూడా రద్దుచేయాలని, మున్సిపల్ అధికారులకు తహశీల్దార్ సూచించినట్లు సమాచారం.. వెంటనే "డీ యాక్టీవేట్" చేశామని మున్సిపల్ ఆర్వో చెప్పినప్పటికీ..! అవే నాలుగు ఇంటి నెంబర్‌లకు మూడేళ్ళుగా ఇంటి పన్ను చెల్లింపులు యధావిధిగా కొనసాగటంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..

## ఈర్లకుంట ఎఫ్‌టిఎల్ బఫర్‌లో ఇంటి నెంబర్‌లు..

దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామ పరిధిలోని "లేక్‌ఐడి నెం.2831 ఈర్లకుంట ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో ఓ కాంగ్రెస్ నేత గతంలో వెంచర్ నిర్మాణం చేపట్టాడు.. చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లోనూ ప్లాట్‌లు విభజించారు.. చెరువు బఫర్ జోన్‌లో ఓ మార్వాడీకి విక్రయించిన ప్లాట్‌లో భారీ అక్రమ షెడ్డును నిర్మించగా మున్సిపల్ అధికారులను మేనేజ్ చేసి,స్థానిక బిల్ కలెక్టర్ సంబంధిత షెడ్డుతో పాటు, మరికొన్ని ఖాళీ ప్లాట్లకు ఇంటి నెంబర్‌లు జారీ చేశారు.. ఈ వ్యవహారంలో వెంచర్ నిర్వాహకుల ఒత్తిడి తీవ్రంగా ఉండటంతో..! గదుల నిర్మాణం లేకుండానే, ప్రీకాస్ట్ ఫెన్సింగ్ వేసిన, చెరువు లోని ప్లాట్‌లకి అసెస్మెంట్ పూర్తి చేశారు..



ఈర్లకుంట చెరువులో ఇంటి నెంబర్‌ల స్థలాలు ఇవే..



డి.పోచంపల్లి ఈర్లకుంట చెరువులో

## కాళేశ్వరం పుష్కర ఏర్పాటు త్వరితగతిన పూర్తి చేయాలి

- మొదటి పేజి తరువాయి

ఆచరించాలని కోరుతున్నామన్నారు. యూపీలో మహాకుంభమేళా కు రావాలని కొందరు సీఎం రేవంత్ రెడ్డిని కోరితే తెలంగాణలోనే అత్యంత వైభవంగా పుష్కరాలు జరుగుతాయని దానికి ప్రధానమంత్రికి ఆహ్వానం పంపుతామని తెలిపారని ఎంపీ వంశీ గుర్తుకు చేశారు.

## ఒవైసీ కూడా మద్దతిచ్చారు.. కానీ మోదీ 'ఎక్స్' ద్వారా యుద్ధ విరమణ ఎందుకు చేయాల్సి వచ్చింది?

- మొదటి పేజి తరువాయి

ఎలాంటి చర్చలు లేకుండా కేవలం 'ఎక్స్' వేదికగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యుద్ధ విరమణ చేయడం ఆవేదన కలిగించిందని అన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మన సైనికులు ధైర్యసాహసాలతో పోరాడుతున్న వేళ, వారి త్యాగాలు ఒక కొలిక్కి రాకముందే యుద్ధాన్ని అర్ధాంతరంగా ఆపేయడం ద్వారా ప్రధాని మోదీ వారి పోరాట స్ఫూర్తిని నీరుగార్చారని ఆరోపించారు."దేశమంతా ముక్తకంఠంతో సైన్యానికి సంఘీభావం ప్రకటించిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం దారుణం. ఒక్క ఎక్స్ పోస్టుతో దేశ సార్వభౌమత్వాన్ని ప్రధాని మోదీ ప్రశ్నార్థకంగా మార్చారు" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఇందిరాగాంధీ దాయాది దేశం విషయంలో వ్యవహరించినంత సమర్థవంతంగా మోదీ వ్యవహరించలేకపోయారని పొన్నం విమర్శించారు. చిన్న చిన్న ఘటనలు జరిగినప్పుడు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ప్రశ్నించిన మోదీ, ఇప్పుడు తాను తీసుకున్న నిర్ణయానికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.దేశ ప్రజలు, కాంగ్రెస్ అధిష్టానం కేంద్ర ప్రభుత్వ చర్యలకు సంపూర్ణ మద్దతు ప్రకటించినప్పటికీ, ఇలాంటి కీలకమైన నిర్ణయాన్ని 'ఎక్స్' వేదికగా ప్రకటించడం దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. యుద్ధ విరమణకు దారితీసిన పరిస్థితులపై పార్లమెంట్ వేదికగా సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఇప్పటికే డిమాండ్ చేస్తున్నారని గుర్తుచేశారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, కేవలం ఒక 'ఎక్స్' సందేశంతో యుద్ధాన్ని ఎందుకు విరమించాల్సి వచ్చిందో ప్రధాని మోదీ దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

అసదుద్దీన్ ఒవైసీ, ఎంఐఎం పార్టీ కూడా పాకిస్థాన్‌పై చేపట్టే చర్యలకు మద్దతు ప్రకటించిన తరుణంలో, యుద్ధాన్ని ఆపివేయాల్సిన ఆవశ్యకత ఎందుకు వచ్చిందని పొన్నం ప్రశ్నించారు. "దేశవ్యాప్తంగా ఈ నిర్ణయంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఒక భారతీయ పౌరుడిగా నేను ప్రధాన మంత్రిని దీనిపై ప్రశ్నిస్తున్నాను" అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సైనికుల త్యాగాలు వృధా కాకూడదని, దేశ ప్రయోజనాల విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు.

# ఫెస్టివల్ పేరుతో 30 క్వింటాళ్ల టమాటాలు వృథా..సోషల్ మీడియాలో విమర్శలు

**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్ లో మొట్టమొదటి టమోటా ఫెస్టివల్ హైదరాబాద్ లో జరిగింది. మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా పలువురు పా ర్టిసిపేంట్స్ ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. స్పెయిన్లోని బునోల్లో ఏటా నిర్వహించబడే ఐకానిక్ లా టొమాటినా పండుగను మరి పించేలా ఈ ఫెస్టివల్ ను ఎక్స్ పీరియం పార్కులో నిర్వహించారు. మిస్ వరల్డ్ పోటీలకు హాజరైన అందగత్తెలు ఉల్లాసభరిత మైన టమోటా విసరడం మరియు ఉత్సాహభరితమైన ఉత్సవాలలో ఆనందించారు. విశిష్ట అతిథులలో మిస్ ఇటలీ కోరి గోస్ట్, మిస్ జమైకా చియా ఎస్పోసిటో, మిస్ నమీబియా టాప్టే బెనెట్, మిస్జిబ్రాల్టార్ సెల్మాకామాన్యా, మిస్ శ్రీలంక షేనియా బల్లెస్టర్ తదితరులున్నారు. టమోటా టెర్రా విజయవంతం కావడం పట్ల




నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వ హించిన ఉత్సవ వేదికపై పలు దేశాల అందగత్తెలు ఆనందం వ్యక్తం చేస్తూ నృత్యాలు చేశారు.అయితే ఫెస్టివల్ పేరుతో వేల కిలోల టమోటాలను వృథా చేయడంపై విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియాలో నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. దాదాపు 3 టన్నుల టమాటాలను ఈ ఫెస్టివల్ ఉపయోగించారు. టమాటాలను ఒకరిపై ఒకరు విసురుకుంటూ తొక్కుకుంటూ ఎంజాయ్ చేశారు.

# హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. సదానందం:

**హైదరాబాద్ పెన్ పవర్:**హుస్నాబాద్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. సదానందం, మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ కలసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపి. అభినందించి హుస్నాబాద్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు మరియు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు.

**ఏసిపి వ్యక్తిగత వివరాలు:**

1996 బ్యాచ్, ఎస్ఐ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పనిచేయడం జరిగింది.

సీఐగా వరంగల్ పిటిసి, ఉట్నూర్, అదిలాబాద్ జిల్లాలో పనిచేయడం జరిగింది.

ఏసీపీగా ప్రమోషన్ పొంది కరీంనగర్ ఇంటలిజెన్స్ లో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని, సోమవారం హుస్నాబాద్ ఏసిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ పెన్ పవర్:** హుస్నాబాద్ ఎల్లమ్మ ఉత్సవాలు బోనాలు ప్రారంభమయ్యాయి మళ్ళీ పౌర్ణమి వరకు జరిగే ఉత్సవాలు లక్షలాది మంది పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. హుస్నాబాద్ నాయకులు ప్రజలంతా మీకు ఆతిధ్యం ఇచ్చి ఇందులో భాగస్వామ్యం అవుతున్నారు ప్రభుత్వం పక్షాన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఈ ప్రాంత ప్రజలకు కొంగు బంగారం గా ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదం ఇస్తుంది

అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశాం.

కాకతీయుల కాలం నాటి నుండి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నుండి హుస్నాబాద్ ఎల్లమ్మ కీ చరిత్ర ఉంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాం

హుస్నాబాద్ నియోజకవర్గం అంతా మంచిగా ఉండాలని కోరుకున్న ఎల్లమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని బోనాలు పట్నాలు, ఒడిబియ్యం కార్యక్రమాలు జరుపుకుంటారు. అందరూ సుభిక్షంగా ఉండాలని ఎల్లవ్వ తల్లి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని వేసుకుంటున్న.

# సరిహద్దుల్లో ఉపగ్రహ నిఘా బలోపేతం..300కోట్లతో 50 స్పై శాటిలైట్స్

**హైదరాబాద్ పెన్ పవర్:**పహల్గాం దాడి తర్వాత భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు..పాక్ లో ఉగ్రస్థావరాల లక్ష్యంగా భారత్ దాడులు..ఉగ్రమూకలను మట్టుబెట్టడంలో భారత్ సక్సెస్.. భారత్ ధాటికి బెంబేలెత్తిన పాకిస్తాన్..ట్రంప్ తో రాయబారం..కాల్పుల విరమణ..ఇది ఏప్రిల్ 22 పహల్గాం దాడి ఇప్పటివరకు చోటుచేసుకున్న పరిణామాలు..పాక్ లో చొరబడి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయడంతో, పాక్??పై భారత్ పైచేయి సాధించడంలో మన సైన్యానికి మార్గం చూపించింది శాటిలైట్ వ్యవస్థ. అది స్వయంగా ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ కూడా చెప్పారు.

26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలను బలిగొన్న పహల్గాం దాడి తర్వాత భారత్ , పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో ఉపగ్రహ నిఘా సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు చర్యలను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఉపగ్రహ నిఘా సామర్థ్యాన్ని పెంచేందుకు శాటిలైట్ తయారీకి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు ప్రైవేట్ సంస్థలకు బాధ్యతలు అప్పగించింది. అనంత్ టెక్నాలజీస్, సెంటమ్ ఎలక్ట్రానిక్స్ ,ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్ లకు అప్పగించిన విషయం తెలిసిందే..అయితే శాటిలైట్ తయారీ వేగవంతం చేయాలని ఆ సంస్థలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.

2024 అక్టోబర్ లో స్పైశాటిలైట్ తయారీకి అంతరిక్ష ఆధారిత నిఘా 3 మిషన్ కు ప్రధాని మోదీ నేతృత్వంలోని భద్రతా కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. షెడ్యూల్ ప్రకారం నాలుగేళ్లలో అంటే 2028 నాటికి 52 నిఘా ఉపగ్రహాలు(స్పై శాటిలైట్లు) తయారీకి 300కోట్ల రూపాయలు కేటాయించింది. గత కొద్దిరోజులుగా భారత్, పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో శాటిలైట్ తయారీ షెడ్యూల్ కుదించింది. నాలుగేళ్లనుంచి 12నుంచి 18 నెలలకు కుదించింది. ఈ క్రమంలో షెడ్యూల్ ముందుగా నే అంటే 2026లోనే నిఘా ఉపగ్రహాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ఒక ఉపగ్రహం ఈ ఏడాది చివరిలోగా అందుబాటులోకి రానుంది. అనంత్ టెక్నాలజీస్ తయారు చేస్తున్న ఈ శాటిలైట్ ఇస్రో శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ (LVM3) ద్వారా గానీ, స్పేస్ X వెహికల్ ద్వారా అంతరిక్షంలోకి పంపించనున్నారు. భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు ముదరకముందే, ఆపరేషన్ సింధూ ప్రారంభించడానికి ముందే రక్షణ మంత్రిత్వ శాఖ (MoD) నిఘా ఉపగ్రహాల అభివృద్ధిని వేగవంతం చేయాలని ఆదేశించింది. మే 7న జరిగిన ఆపరేషన్ సిందూర్ లో భాగంగా శాటిలైట్ డైరెక్షన్ తోనే పాకిస్తాన్ ,పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (PoK) అంతటా విస్తరించి ఉన్న తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా దాడులు చేసింది భారత్. విజయవంతంగా పని పూర్తి చేసింది. భవిష్యత్తులో శాటిలైట్ నిఘా వ్యవస్థ అవసరాన్ని గుర్తు చేసింది.

# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని నియోజకవర్గ సమన్వయకర్తలతో పరామర్శించిన డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి



**హైదరాబాద్ పెన్ పవర్:**వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలంలోని కళ్లి తాండా గ్రామానికి వెళ్లి దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మురళి నాయక్ తండ్రి శ్రీ రాం నాయక్, తల్లి జ్యోతి భాయిని ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. తరువాత, కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్ సమాధిని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విజయ జ్యోతి మురళి నాయక్ కుటుంబానికి తన ఒక నెల పెన్షన్ మొత్తం 50,000/- నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విజయ జ్యోతి , దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరచిపోలేనివారని, మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల, ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్తలు ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష ,అశోక్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని నియోజకవర్గ సమన్వయకర్తలతో పరామర్శించిన డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి

**హైదరాబాద్ పెన్ పవర్:**
వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలంలోని కళ్లి తాండా గ్రామానికి వెళ్లి దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆమె మురళి నాయక్ తండ్రి శ్రీ రాం నాయక్, తల్లి జ్యోతి భాయిని ఓదార్చి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. తరువాత, కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్ సమాధిని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం విజయ జ్యోతి మురళి నాయక్ కుటుంబానికి తన ఒక నెల పెన్షన్ మొత్తం 50,000/- నగదు సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విజయ జ్యోతి , దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరచిపోలేనివారని, మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల, ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్తలు ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష ,అశోక్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# డివైడర్ ను ఢీకొన్న కారు ఇద్దరికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. పల్లెచెరువు సమీపంలో డివైడర్ నుకారు ఢీకొంది. కారులో బెలూన్లు తెరుచుకున్నాయి. ఘటనలో ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. ఆరంగర్ నుంచి చాంద్రాయణగుట్ట వైపు కారు వెళ్తుంది.

# పౌర్ణమి సందర్భంగా కొండగట్టులో కన్నుల పండువలా గిరి ప్రదక్షిణ

**హైదరాబాద్ పెన్ పవర్:** పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో గిరి ప్రదక్షిణ నిర్వహించారు. గిరి ప్రదక్షణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. రెండేళ్ల క్రితం చిలుకూరి బాలాజీ శివాలయం అర్చకులు సురేష్ ఆత్మ రామ్ శర్మ ఆధ్వర్యంలో ప్రారంభమైన గిరి ప్రదక్షణ ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహిస్తున్నారు. 29వ గిరి ప్రదక్షణకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. జైశ్రీరామ్, జై హనుమాన్ వీర హనుమాన్ జయజయ హనుమాన్ అంటూ రామనామస్మరణతో కొండగట్టు మారుమ్రోగింది. గిరి ప్రదక్షిణలో దారిలో సీతమ్మ బావి, సంతానలోద్ది మండు వేసవిలో జలకళను సంతరించుకోవడం చూసి భక్తులు పవిత్ర జలంగా సేవించి తలపై చల్లకున్నారు. వేసవిలో బావుల్లో జలాలు అడుగంటగా సీతమ్మ బావిలో తెల్లని పాలవలె నీళ్లు ఉండడం చూసి భక్తులు పవిత్ర జలంగా భావిస్తు దైవభక్తిని చాటుకున్నారు. కొండగట్టు స్టేజి వద్ద ప్రారంభమైన గిరి ప్రదక్షణ మళ్ళీ అక్కడికి వచ్చే భక్తులు ముగించారు. ప్రస్తుతం ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహిస్తున్న గిరి ప్రదక్షణ రాబోయే రోజుల్లో అరుణాచలం మాదిరిగా గిరి ప్రదక్షణ ప్రతిరోజూ నిర్వహించేలా ఏర్పాటు చేస్తున్నామని సురేష్ ఆత్మ రామ్ శర్మ తెలిపారు.

# జగిత్యాల మాతాశిశు కేంద్రంలో పసికందు మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల మాతాశిశు కేంద్రంలో పసికందు మృతి చెందింది. డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే బాబు మృతిచెందాడని ఆసుపత్రి ఎదుట బందువులు ఆందోళనకు దిగారు. పెగడపల్లి మండలం సుద్దపల్లికి చెందిన రాజు, జ్యోత్స్న దంపతులకు శనివారం బాబు జన్మించాడు. శిశువు అనారోగ్యంతో ఉండడంతో, మెరుగైన వైద్యం అందించాలని ప్రైవేటు ఆసుపత్రికి మాతాశిశు ఆసుపత్రికి వైద్యులు తరలించారు. ఆసుపత్రికి తరలించేలోపే శిశువు మృతి చెందాడు. వైద్యులపై చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ తో పాటు బంధువులు ఆందోళనకు దిగారు. చివరకు పోలీసుల జోక్యంతో శిశువు బందువులు ఆందోళన విరమించారు.

# 310 ఫోన్లు రికవరీ చేసిన సైబరాబాద్ పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ఎల్.సీ. నాయక్ మీడియాతో మాట్లాడారు. సైబరాబాద్ పోలీసులు 310 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు వెల్లడించారు. ఫోన్ థెఫ్ట్ అయినా, మిస్ అయినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి.. సైబరాబాద్ పరిధిలో ఇప్పటివరకు 5400 ఫోన్లు రికవరీ చేసి ఇచ్చాము. ఏడవ విడత లో 310 ఫోన్లు అందజేశాం. సీఈఐఆర్ పోర్టల్ 2023 నుండి అందుబాటులోకీ వచ్చింది.. దీని ద్వారా ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఫోన్లు రికవరీ చేసి ఇవ్వడం జరుగుతుంది. ఫోన్ పోయిన వెంటనే స్థానిక పీఎస్ లో ఐఎంఈఐ నెంబర్ బ్లాక్ చేయించాలని అన్నారు.

## భారత సైన్యానికి సంఘీభావంగా కరీంనగర్ లో విశేష పూజలు, అభిషేకాలు...

### హనుమాన్ భక్తులు, ఉద్యోగులు భారీ ర్యాలీ

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత సరిహద్దులో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత సైన్యానికి దైవిక బల రక్షణ, ఆశీస్సులు ఉండాలని కరీంనగర్ జిల్లాలో విశేష పూజలు, అభిషేకాలు, హనుమాన్ భక్తులు ర్యాలీ నిర్వహించారు.కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భారత సైనకులకు మద్దతుగా వారి క్షేమం కొరకు శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.108 లీటర్ల పాలతో 108 కొబ్బరి కాయలతో విశేష అభిషేకం చేశారు. హుజూరాబాద్ లో హనుమాన్ భక్తులు భారీ ర్యాలీ నిర్వహించి పాలాభిషేకం చేశారు. శౌర్యానికి ధైర్యానికి ప్రతీకలైన భారత సైనికుల భద్రత ఆరోగ్యం శ్రేయస్సు కోసం అలాగే దేశవ్యాప్తంగా శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఆలయ భూముల్లో జిన్నారం మదర్సా నిర్మాణం

**సంగారెడ్డి పెన్ పవర్:**జిన్నారం మత ఘర్షణ లో అరెస్ట్ అయిన బీజేపీ కార్యకర్తను సంగారెడ్డి సెంట్రల్ జైలు లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరామర్శించారు. తరువాత రఘునందన్ మాట్లాడుతూ జిన్నారంలో అరెస్ట్ చేసిన వారి పట్ల ప్రభుత్వం కక్ష్య పూరితంగా వ్యవహారిస్తోంది. మదర్సాలలో ఉంటున్నది ఎవరు. జిన్నారంలోని కోదండ రామాలయం భూముల్లో అక్రమంగా మదర్సా నిర్మించారు. జిన్నారం లో అక్రమ అరెస్టులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. జిన్నార వ్యవహారంపై జిల్లా ఎస్పీ కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదు. జిన్నారంలో ఏం జరుగుతుందో విచారణ జరిపించాలని ఉన్నతాధికారులను నాలుగుసార్లు ఎంపీగా అడిగినా సరైన సమాధానం లేదు. దేశద్రోహులను వెంటనే పంపించాలని కేంద్ర హెూంశాఖ ఆదేశాలు ఇచ్చిన ఇప్పటికి అధికార యంత్రాంగం స్పందించడం లేదు. దేశద్రోహులకు, కాంగ్రెస్కు ఉన్న సంబంధం బయటపడింది. హిందూ బంధువులను జైల్లో పెట్టి వేదిస్తున్నారు. జిన్నారం, పటాన్చెరు లో మదర్శ లలో చదువు చెప్పేందుకు ఎక్కడి నుంచి తీసుకువచ్చారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోతే హిందూ బంధువులు విడుదలైన తర్వాత పోలీస్ స్టేషన్ నందు ధర్నా కు దిగుతాం. జిన్నారం మదర్సాపై జిల్లా, ఎస్పీ సరైన సమాధానం ఇవ్వకపోతే డి వో పి టీ కి పిర్యాదు చేస్తా. మీరు దేశ ద్రోహులకు మద్దత్తు ఇస్తున్నారా అని ప్రశ్నించారు.

## యుద్ధభూమి లో మరణించిన మురళి నాయక్ తల్లిదండ్రులను ఓదార్చిన మంత్రి సవిత

**హైదరాబాద్ పెన్ పవర్:**యుద్ధభూమి లో మరణించిన మురళి నాయక్ తల్లిదండ్రులను మంత్ఇర ఓదార్చారు. గత రెండు రోజులుగా తల్లిదండ్రులు ఇద్దరు భోజనం కూడా చేయకపోవడంతో దగ్గరుండి మంత్రి తల్లిదండ్రులకు ఇద్దరికీ భోజనం తినిపించారు. మంత్రి సవిత చేసిన పనికి సోషల్ మీడియాలో ప్రశంసలు కురిసాయి. ధలో ఉన్న తల్లిదండ్రులని ఓదార్చడమే కాకుండా మూడు రోజులుగా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ చివరికి తల్లిదండ్రులకు భోజనం చేపిస్తున్న వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ అయ్యాయి.

# ఉగ్రవాదాన్ని అణిచివేయాల్సిందే

**సింహాచలం, మే 12 పెన్ పవర్:** పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అణిచివేయాల్సిందేనని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఉగ్రవాదంపై భారత చేస్తున్న యుద్ధాన్ని హెూంమంత్రి సమర్థించారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉందని ఆమె వెల్లడించారు. సోమవారం సింహాచలం దర్శనానికి వచ్చిన మంత్రి విలేఖరులతో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత దేశ సార్వభౌమాధికారాన్ని, లౌకిక వాదాన్ని కాపాడుకోవడంతో పాటు కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా పోరాటం జరగడాన్ని ఆమె సమర్ధించారు. తాము భారత్ లోనే ఉంటామని కాశ్మీర్ ప్రజలు కోరుకుంటున్నారని ఆమె అన్నారు. పహల్గామ్ సంఘటనకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేస్తున్న చర్యలను స్వాగతించాలని పిలుపునిచ్చారు. స్త్రీని శక్తిగా గౌరవించే దేశంలో స్త్రీ ఎదురుగానే కిరాతకానికి పాల్పడ్డ ఉగ్రవాదులను అంతమొందించాల్సిందెన్నారు.పాకిస్థానం కవ్వింపు చర్యలను తిప్పికొట్టడంలో భారత దళాలు చేస్తున్న ఎదురు దాడిని ఆమె ప్రశంసించారు. సైనిక నిధికి తాను ఒక నెల జీతాన్ని అందజేస్తున్నట్టు ప్రకటించారు. అంతకు ముందు హెూం మంత్రి సింహాద్రి అప్పన్న దర్శనం చేసుకున్నారు. అర్చక పెద్దలతో కలిసి ఈఓ సుజాత మంత్రికి స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని అంతరాలయంలో అర్చన చేయించుకున్నారు. బేడా మండపంలో మంత్రిని ఆశీనులను చేసి నాదస్వర వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ అర్చకులు ఆశీర్వాదం చేశారు. స్వామివారి చిత్ర పటం, చందనం ప్రసాదాలను ఈఓ మంత్రికి అందజేసారు

# ఈదరపల్లి, నడిపూడి వంతెనలకు శంకుస్థాపన చేసిన శాసనసభ సభ్యులు ,పార్లమెంటు సభ్యులు

**అమలాపురం పెన్ పవర్:**రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా రాష్టం ఇతర రాష్ట్రాలతో పోటీపడి దేశంలో మన ఆంధ్రప్రదేశ్ యొక్క ఉనికిని చాటాలన్న అందుకు అనుభవ అయినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడే సరైన ముఖ్యమంత్రిని అందులో భాగంగా అభివృద్ధి కేంద్రానికి ముఖ్య కారణం చంద్రబాబు అయితే అమలాపురం లో ట్రాఫిక్ సమస్యలు తీర్చాలని ఉద్దేశంతో జిల్లా కేంద్రమైన అమలాపురంను కాకినాడ రాజమండ్రి ను మించి అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో సంకల్పంతో ఎంపీ హరీష్ మాధుర్ బాలయోగితో కలిసి కూటమి నాయకులు నేను చక్కటి ఆలోచనతో ముందుకు వెళ్తున్నామని అందులో భాగంగా ఈదరపల్లిలో ఉన్నటువంటి బ్రిడ్జి నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం ఏడు బ్రిడ్జిలు నిర్మాణం చేయాలని ఉద్దేశంతో తీర్మానం జరిగిందని అందులో భాగంగా రెండు బ్రిడ్జిలు నిర్మాణం శంకుస్థాపన చేసినందుకు చాలా సంతోషం ఆనందంగా ఉందని అభివృద్ధికి ఆటంకపరచకుండా అమలాపురం నియోజకవర్గ ప్రజలు నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు అందరూ సహకరిం చాలని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే మాధవి,రాష్ట్ర నాయకు లు మెట్ల రమణబాబు,చిక్కాల గణేష్,కలవకొలను తాతాజీ, అడబాల సత్యనారాయణ నల్లా పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెరుచుకోనున్న 32 విమానాశ్రయాలు

**న్యూఢిల్లీ, మే 12: పెన్ పవర్:** ఆపరేషన్ సింధూర్ తరువాత ఏర్పడిన ఉద్రిక్తతలతో తాత్కాలికంగా మూసివేసిన 32 విమానాశ్రయాలు తెరవాలని ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. వాస్తవానికి మే 15 ఉదయం 5.29 గంటల వరకు మూసివేయాలని మే 7న నిర్ణయించిన 32 విమానాశ్రయాలు తెరుచుకోనున్నాయని ఏఏఐ తెలిపింది. తక్షణం ఆ విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తున్నాయి, సేవలు అందిస్తాయని %ూూ×% ఓ ప్రకటనలో తెలిపింది. దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలోని 32 విమానాశ్రయాలను తెరవడానికి ఎయిర్మెన్కు విమానాశ్రయ అధికార సంస్థ సోమవారన నోటీసు జారీ చేసింది. ఈ 32 విమానాశ్రయాలలో అంబాలా, అమృత్సర్, అధంపూర్, అవంతిపూర్, బఠిండా, భుజ్, హల్వారా, హిండన్, బీకనీర్, చండీగఢ్, జైసల్మేర్, జమ్మూ, జామ్నగర్, శ్రీనగర్, కాండ్లా, కాంగ్రా (గగ్గల్), జోధ్పూర్,కేశోద్, కిషన్గఢ్, లేహ్, లూధియానా, కులు మనాలి (భుంతర్), ముంద్రా, నలియా, పఠాన్కోట్, పటియాలా, పోరుబందర్, రాజ్కోట్, సర్సావా, సిమ్లా, తోయిస్, ఉత్తరాలై ఉన్నాయి.ఇటీవల పాక్, భారత్ మధ్య కాల్పులు, ప్రతిదాడులతో ఇక్కడి నుంచి 200 కంటే ఎక్కువ విమాన సర్వీసులు రద్దయ్యాయి. భారతదేశంలోని వివిధ ప్రధాన




ఎయిర్ లైన్స్ సైతం తమ ప్రయాణికులకు సలహాలు, సూచనలను జారీ చేశాయి. వారు తనిఖీ చేసుకుని, అనుగుణంగా తమ జర్నీని ప్లాన్ చేసుకోవాలని ఎయిర్ లైన్స్ సూచించాయి. మే 10న భారతదేశం, పాకిస్తాన్ మధ్య కాల్పుల, దాడుల విరమణ ప్రకటన చేశారు. అదేరోజు రాత్రి పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ దాడితో పాటు కాల్పులు జరిపింది. అయితే ఆదివారం (మే 11, 2025)న %ూజ% వద్ద కు శాంతియుత పరిస్థితి నెలకొంది. పాక్ కాల్పుల విమరణ చేయడంతో %ూూ×% ఇటీవల మూసివేసిన 32 విమానాశ్రయాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయం తీసుకుంది.

ప్రయాణికుల సౌకర్యార్థం, ఈ ఎయిర్పోర్టులు తక్షణమే అందుబాటులోకి రావాలి. “ఈ విమానాశ్రయాలు ఇప్పుడు వెంటనే పౌర విమానాల కార్యకలాపాలకు అందుబాటులో ఉన్నాయి. వాస్తవానికి మే 15న ఉదయం 5.29 గంటల వరకు ఈ విమానాశ్రయాలు మూసివేయాలని మొదట నిర్ణయించాం. అయితే ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయాలు రీఓపెన్ చేయాలని ఏఏఐ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఓ నోటీసు విడుదల చేసింది.

## దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని కరీంనగర్ లో దళితుల ఆందోళన

**హైదరాబాద్ పెన్ పవర్:**కరీంనగర్ లో దళిత బంధు నిధుల కోసం హుజురాబాద్ నియోజకవర్గ దళితులు ఆందోళనకు దిగారు. కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి ధర్నా చేశారు. పైలట్ ప్రాజెక్ట్ కింద గత ప్రభుత్వం బిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గం లో దళితులకు పది లక్షల చొప్పున అర్థిక సహాయం మంజూరు చేసింది. మొదటి విడతగా 5 లక్షల చొప్పున సహాయం అందించారు. అంతలోనే ప్రభుత్వం మారడంతో దళిత బంధు నిధులు విడుదల కాకపోవడంతో దళిత బందు నిధుల సాధన కమిటీగా ఏర్పడి పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా దళిత బందు నిధులు విడుదల కాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి దళిత బంధుమిత్రులు విడుదల చేయాలని లేచి వచ్చే సోమవారం 5 వేల మంది దళితులతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

## స్వర్ణరథంపై మెరిసిన శ్రీ పద్మావతి అమ్మవారు


**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం స్వర్ణరథంపై అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. స్వర్ణరథంపై అమ్మవారిని దర్శిస్తే తలచిన పనులు నెరవేరడంతో పాటు, మరో జన్మ ఉండదని అర్చకులు తెలిపారు.

ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను ఊరేగింపుగా స్వర్ణరథం మంటపానికి తీసుకొచ్చారు. ఉదయం 9.45 గంటల నుండి స్వర్ణరథోత్సవం వేడుకగా జరిగింది. బంగారు రథాన్ని అధిరోహించిన అమ్మవారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు.మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు అమ్మవారి ఉత్సవర్లకు శుక్రవారపు తోటలో స్నపనతిరుమంజనం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు.రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించనున్నారు.ఈ కార్యక్రమంలో టిటిడి ఆలయ అర్చకులు శ్రీ బాబు స్వామి, డిప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రూ.27 కోట్లతో ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

**హైదరాబాద్ పెన్ పవర్:**సోమవారం నాదు పరిగి పట్టణంలో రూ.27 కోట్ల టీవీవీపీ నిధులతో అత్యాధునిక వసతి సౌకర్యాలతో 30 పడకల నుంచి స్థాయి పెంచుతూ 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా స్థాయి పెంచుట కొరకు ఆస్పత్రి నిర్మాణ పనులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ,కుటుంబ సంక్షేమం,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం....



**హైదరాబాద్ పెన్ పవర్:** మున్నేరు నదీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం ఉదయం మంత్రి, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా మున్నేరు నదీ పరివాహకంలోని వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని, దీనిని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంకల్పించిందని అన్నారు.

పేదలు, సామాన్య ప్రజలు మున్నేరు నదికి ఇరువైపులా జీవిస్తున్నారని, వరదల కారణంగా వారి కష్టం వృధా అవుతుందని, గత ప్రభుత్వ పెద్దలు కేవలం జీఓ జారీ చేసి చేతులు దులుపుకుంటే, ప్రజా ప్రభుత్వం సీఎం ఆదేశాల ప్రకారం స్థానికంగా వచ్చే వరదను కూడా అంచనా వేస్తూ నదికి ఇరువైపులా 17 కిలో మీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని అన్నారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఉన్న చిన్న, చిన్న అడ్డంకులను కలెక్టర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పగలు, రాత్రి కష్టపడి పరిష్కరిస్తున్నారని తెలిపారు. మున్నేరు నదీ పరివాహక కుటుంబాలకు భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది కలుగవద్దని ప్రభుత్వ ఉద్దేశమని, శాశ్వత పరిష్కారం కోసం సుమారు 676 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. 4155 మీటర్ల ఎర్త్ వర్క్, 3495 నీటర్ల సిమెంట్ కాంక్రీట్ పనులు ఇప్పటివరకు పూర్తయ్యాయన్నారు.

మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణంలో భూములు కోల్పోయే వారిని ఇబ్బంది పెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేదని, నిర్వాసితులైన నిరుపేదలకు ఎక్కడ ఇబ్బంది, నష్టం రాకుండా రివర్ ఫ్రంట్ లోనే పోలేపల్లి వద్ద అద్భుతమైన కాలనీ ఏర్పాటు చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. రిటైనింగ్ వాల్ కు బయటి వైపు ఇరువైపులా డ్రైయిన్, బీటీ రోడ్డు ఏర్పాటుకు ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు రక్షణ కల్పించే విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు.అనంతరం మంత్రి జలగం నగర్, నాయుడుపేట వద్ద తీగలవంతెన పనుల పురోగతిని పరిశీలించారు. పనులు నాణ్యతతో, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సుకే కాంగ్రెస్ ప్రభుత్వం



**హైదరాబాద్ పెన్ పవర్:** రైతుల శ్రేయస్సు కే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది అని అలాగే కమాన్పూర్ వ్యవసాయ సహకార సంఘం ద్వారా 768 మంది రైతుల కు చెందిన 68,393.4 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఇందులో నాగారం 47 మంది రైతుల 4280.8 క్వింటాళ్లు గుండారం 105 మంది రైతుల 8600 జూలపల్లి 75 మంది రైతుల 6410/4 క్వింటాళ్లు గొల్లపల్లి 55 మంది రైతుల 4500క్వింటాళ్లు సిద్ది పల్లె 55 మంది రైతుల 5311.6 రొంపికుంటలో 42 మంది రైతుల 4660.6 పెంచికలపేటలో 84 మంది రైతుల 6000 క్వింటాళ్లు, కల్వచర్లలో 63 మంది రైతుల 7900 కింటాలు సుందిళ్లలో 91 మంది రైతుల 7000 కింటాలు పన్నూరులో

73 మంది రైతుల 6000 కింటలు చందనాపూర్ లో 50 మంది రైతుల 4,000 క్వింటాళ్లు నాగేపల్లిలో 28 మంది రైతుల 3730 క్వింటాళ్లు ధాన్యం కొనుగోలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రైతుల చేసుకొరి ప్రభుత్వం నేరుగా బ్యాంకుల ద్వారా రైతులకు డబ్బులు అందజేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ వర్షాలు కురిసి తడిసిన ధాన్యం ఉన్న కొనుగోలు చేయడం జరిగింది. రైతుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఇది రైతు ప్రభుత్వం అని పేర్కొన్నారు.

# యువత స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**జయశంకర్ భూపాలపల్లి పెన్ పవర్:** భూపాలపల్లి కోల్ బెల్ట్ ప్రాంత యువత స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఇచ్చే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. సోమవారం భూపాలపల్లిలోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ ఎదురుగా ఉన్న ఎస్.డి.టి.సి ఆవరణలో ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రత్యేక చొరవతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భూపాలపల్లి ఏరియా వారి సహకారంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరాం గారితో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదికలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోపే నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ట్రైనింగ్ సెంటర్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు శిక్షణను ఇస్తున్నట్టు తెలిపారు. ఈ ట్రైనింగ్ సెంటర్ లో మొత్తం 38 రకాల కోర్సుల్లో అభ్యర్థులకు శిక్షణ ఉంటుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాల్లో స్కిల్ యూనివర్సిటీ శిక్షణ ఇస్తుందని, స్కిల్ డెవలప్మెంట్‌కి సీఎం రేవంత్ రెడ్డి అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలో నిరుద్యోగమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ పట్టాలు పొంది బయటకు వచ్చిన యువతకు సరైన స్కిల్స్ ఉండటం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా యువత ఉద్యోగాలకి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకుని ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేకు సింగరేణి అధికారులు శాలువా కప్పి సన్మానం చేశారు. అంతకుముందు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోంది



**జయశంకర్ భూపాలపల్లి పెన్ పవర్:**:పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి కి సంబంధించిన మొత్తం 35 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.14,78,500 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.యువతకు ఉద్యోగాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఇటీవల పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగాలు పొందిన మొత్తం 146 మందికి ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా రాష్ట్రంలో 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం హైదరాబాద్లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. సమీప భవిష్యత్‌లోనే అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పట్టణ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ప్రజావాణికి (46) ఫిర్యాదులు

**రంగారెడ్డి జిల్లా పెన్ పవర్:** ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ %-% 21, ఇతర శాఖలకు %-% 25, మొత్తం 46 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార మార్గం చూపిస్తున్నా

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరువూరులో తిరువూరు డివిజన్ స్థాయి "ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. పబ్లిక్ గ్రీవెన్స్ లో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని),, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశా, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవ దత్తు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎంపి మాట్లాడుతూ ప్రజల దగ్గర నుండి నేరుగా అర్జీలను స్వీకరిస్తూ సమస్యలను క్షుణ్ణంగా జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలిస్తూ పరిష్కార మార్గం చూపుతున్ననని అన్నారు.

## ఆస్తి పన్ను తగ్గించాలి సీపీఐ ధర్నా

**హైదరాబాద్ పెన్ పవర్:** పజలకు నడ్డివిరిచే విధంగా ఆస్తి పనులను పెంచే విధానాన్ని రద్దు చేయాలని కడపలో సీపీఐ మునిసి పల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెంచిన ఆస్తి పనులను కౌన్సిల్లో చర్చించకుండా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యాన్ని వెంటనే వెనక్కి తీసుకో వాలని డిమాండ్ చేశారు. ప్రజల నడ్డివిరిచే విధంగా ఆస్తి పనులతో భారం ప్రజలపై పడుతుందన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది

**హైదరాబాద్ పెన్ పవర్:**

కూటమి ప్రభుత్వంలోమహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ ఎంపీ,వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చా ర్జి వంగా గీత పేర్కొన్నారు..కాకినాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలు,చిన్నారులపై అత్యాచారాలు, దాడులు జరు గుతున్నా ఎటువంటి రక్షణా లేదని అన్నారు. మాజీ మహిళా మంత్రి అనే గౌరవం కూడా లేకుండా విడదల రజనీపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడి, చేయి చేసుకోవడం దారుణమని, మహిళల ఆత్మగౌరవం కాపాడతామని చెప్పే కూటమి నాయకులు ఏమైపోయారని మండిపడ్డారు....

# కించపరచినందుకు మహిళ ఆత్మహత్య



హైదరాబాద్ పెన్ పవర్: గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని కల్పించే భాగంలో ఓ మహిళను కించపరుస్తూ పదిమందిలో అమర్యాదగా మాట్లాడటం తో మనస్థాపానికి గురైన చంద్రర్లపాడు మండలం(విభరింతలపాడు)సంగళ్లపాలె నికి చెందిన అబ్బూరి మాధురి పురుగుమందు సేవించే ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది... తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని ఇద్దరు పిల్లల బాధ్యత ఎమ్మెల్యే సౌమ్య అక్క తీసుకోవాలని కోరుతూ తనకు జరిగిన పరాభవం గురించి వీడియో రికార్డు ద్వారా ప్రజలకు తెలియపరుస్తూ తన యొక్క బాధను వ్యక్తపరుస్తూ ఆమె సూసైడ్ వీడియోను విడుదల చేసింది. గ్రామంలో పనికి ఆహార పథకం నిర్వహించే వ్యక్తి పేరును ఆమె వివరించింది. తను బలన్మర్మానికి పాల్పడటానికి కారణం అతనేనని వీడియో ద్వారా తెలిపింది...

# పెద్ద మనసు చాటుకున్న పూర్వ విద్యార్థి..

చదువుకున్న పాఠశాలకు కూలింగ్ వాటర్ ట్యాంక్ విరాళం..

హైదరాబాద్ పెన్ పవర్: ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో ఉన్న శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాలకు పూర్వ విద్యార్థి వంగల సుదర్శన్ రెడ్డి సోమవారం రూ .25 వేల విలువ చేసే కూలింగ్ వాటర్ ట్యాంక్ ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. 2005 బ్యాచ్ కు చెందిన సుదర్శన్ రెడ్డి తన ఉన్నతికి కారణమైన తాను చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి పాఠశాలకు అందజేసిన కూలింగ్ వాటర్ ట్యాంక్ ను కమిటీ బృందం సమక్షంలో సోమవారం ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె .సావిత్రమ్మ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు అండగా నిలిచిన పూర్వ విద్యార్థి సుదర్శన్ రెడ్డిని కమిటీ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భారతి విద్యా మందిరం పాఠశాల అధ్యక్షులు రవికాంత్ చౌదరి, కార్యదర్శి గుండా శివకుమార్, కమిటీ సభ్యులు గంగాధర్, విప్రనారాయణ ఆచారి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాల కొండయ్య కు ఘనంగా నివాళులర్పించిన దారపనేని

హైదరాబాద్ పెన్ పవర్:కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయితీ పోతవరం గ్రామ టిడిపి నాయకులు, ఒంగోలు వెంగమాంబ ఆటో ఫైనాన్స్ అధినేత చెనికల మాలకొండయ్య (చిన్నోడు) ఆకస్మిక మృతి పట్ల కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాలకొండయ్య మృతి తీరని లోటు అని మాలకొండయ్యకు దారపనేని ఘనంగా నివాళులు అర్పించారు. మాల కొండయ్య సతీమణి, కుమారుడు మనోహర్ కు దారపనేని మనోధైర్యం కల్పించారు. టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోరు బోయిన గంగరాజు యాదవ్, గిద్దయ్య యాదవ్, మోపాడు నీటి సంఘం చైర్మన్ నరసింహారావు యాదవ్, మోహన్ రావు యాదవ్, కొండయ్య యాదవ్, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య, నాగయ్య, సుధాకర్ రెడ్డి, తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# పాక్ పై కాల్పులు ఎందుకు ఆపారో మోదీ చెప్పాలి



హైదరాబాద్ పెన్ పవర్: హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాద దాడి తరువాత సైన్యం తిరిగి దాడి చేస్తుంటే ఒక ట్వీట్ ద్వారా ఎలాంటి చర్చలు లేకుండా ఎందుకు ఆపారో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలనిఅన్నారు.

పహల్గామ్ సంఘటన తరువాత దేశమంతా రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వం కి సంఘీభావం చెప్తూ కఠినచర్యలు ఉండాలని కక్ష సాధింపుగా వివక్ష పూరితంగా ఆ ఘటన దేశాన్ని కదిలించివేసింది. ముక్తకంఠం తో దేశ ప్రజలు ఆ దాడిని ఖండించింది. సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మీద దేశమంతా మన త్రివిధ దళాలను హర్షిస్తూ అభినందనలు తెలిపారు. మన సైన్యం చేసిన పోరాటం మనకి జరిగిన అవమానం ప్రతీకార చర్య ఎటువంటి రూపం దాల్చక ముందే ఒక ట్వీట్ తో విరమణ చేశారు. యుద్ధాన్ని ఒక ట్వీట్ తో విరమించి దేశ సౌర్వభౌమత్వానికి ప్రశ్నార్థకంగా చేశారు. ఇప్పుడు దేశమంతా ఇందిరా గాంధీ గారిని జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఇందిరా గాంధీ ఆనాడు మా దేశ సమస్య పరిష్కారం చేసుకోగలం..బయటి దేశాలు ఇందులో భాగస్వామ్యం అవసరం లేదని ఆమె తెలిపారు రాజకీయ నాయకుడిగా కాకుండా భారతీయుడిగా మాట్లాడుతున్న ఏ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. దేశ ప్రజల ఆవేదన చెప్తున్న . మనం ఊచకోత కు గురైె దాయాది దేశాన్ని కట్టడి చేసే లోపల మాటలకే పరిమితమై చర్యలు ఒక ట్వీట్ తో ఆగిపోయాయని ఆవేదన ప్రజల్లో కన్పిస్తుంది. ఆనాడు సైనికులను చంపితే అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ ని మౌనంగా ఎందుకు ఉన్నారు అసమర్థుడువా నాది మోదీ నాది 56 ఇంచుల ఛాతి అని చెప్పిన ప్రధాని ఇప్పుడు ఏం మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పక్షాన దేశ సరిహద్దుల్లోఉన్న సైన్యానికి మద్దతుగా ర్యాలీలు చేపట్టాం. భారత ఆర్మీకి మా శాసన సభ్యుల నెల జీతం ఇచ్చింది మా ప్రభుత్వం. జాతీయ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ గారు మల్లికార్జున ఖర్గే %ప్ర% భారత ప్రభుత్వం తీసుకునే కి చర్యలకు మేము మద్దతు ఇచ్చామని తెలిపారు. దేశాన్ని అవమాన పరిచే విధంగా ఒక ట్వీట్ తో ఆగిపోయింది.. దేశ ప్రజలను కలిచివేసింది డామేజ్ కంట్రోల్ చేసుకోవడానికి నిన్న త్రివిధ దళాలు తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మేము ఎక్కడెక్కడ అటక్ చేసామో చెప్పే ప్రయత్నం చేశారు. సరిహద్దును కాపాడుకోవడంలో ఎలాంటి రాజకీయాలు లేవు. సరిహద్దు భద్రతా పై భారతదేశమంతా ముక్తకంఠం తో ఐక్యంగా ఉంటుంది. దేశ సౌరభౌమత్వం పై రాజకీయాలు లేవు. గతంలో మోదీ అనేక రకాలుగా మన్మోహన్ సింగ్ ను అవమాన పరిచారు. పహల్గామ్ సంఘటన తర్వాత దేశ భద్రత కోసం తీసుకున్న చర్యలు పాకిస్తాన్ ప్రచారం చేస్తున్నట్టు మనకి జరిగిన నష్టం పార్లమెంట్ వేదికగా చర్చ జరగాలని రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే అడుగుతున్నారు. . ప్రధాన మంత్రి అంత దమ్మున్న వ్యక్తి అయితే పార్లమెంట్ లో చర్చకు పిలవండి. ట్రంప్ ట్వీట్ కి ఎందుకు ఆపాల్సీ తెలుసా వచ్చింది దేశ ప్రజలకు చెప్పాలి. పహల్గామ్ లో చనిపోయిన వారి తల్లుల ఆత్మక్షోభిస్తుంది. కాల్పుల విరమణ ప్రకటన చేసిన నాలుగు గంటల్లోనే ..కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే మీరు ఏం చేశారని అడిగారు. భారతీయుడు గా నిన్న జరిగిన సంఘటన చూస్తుంటే బాధ అనిపిస్తుంది.. పహల్గామ్ దాడి ఎంఐఎం కూడా ముక్తకంఠం తో ఈ దాడి పాకిస్తాన్ చేసిందని చెప్పారు.. దేశమంతా ఐక్యంగా ఉంది. రాజకీయ నాయకుడిగా కాదు ఒక భారత పౌరుడిగా ఆవేదన చెందుతున్న రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలు మళ్ళీ అడుగుతున్నా. పహల్గామ్ దాడి పాకిస్తాన్ చేసిందని ఒప్పుకున్న తరువాత కూడా మీరు ఏం చేశారు. మనకి జరిగిన నష్టం వాళ్ళకి జరిగిన నష్టాన్ని దేశ ప్రజలకు చెప్పాలి. లోక సభ రాజ్యసభ లో చెప్పాలి..అప్పుడే విశ్వాసం ఉంటుంది. మన అంతర్గతంగా దాయాది దేశం మనపై దాడి చేస్తే ఎలాంటి చర్చ లేకుండా వాళ్ళ యుద్ధ విరమణ ప్రకటిస్తే మన సైనికులు ఎంత ఇబ్బంది పడ్డారో తెలుసా. ఎలాంటి చర్చ లేకుండా ట్వీట్ ద్వారా యుద్ధ విరమణ ప్రకటిస్తే దేశ సైనికులు ఇబ్బందులు పడ్డారో దేశం మొత్తం ఆవేదన చెందుతుంది. ఇంత మంది చనిపోయిన ఎందుకు మౌనంగా ఉన్నారని దేశమంతా ప్రశ్నిస్తుంది. దేశ ప్రజలందరికీ మోదీ సమాధానం చెప్పాలి..ఒక భారతీయుడిగా దేశ ప్రధానిని అడుగుతున్నానని అన్నారు. ..

# ఉప్పల్‌లో భారీగా గంజాయి పట్టివేత



హైదరాబాద్ పెన్ పవర్:

మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఎక్సైజ్ శాఖ స్పెషల్ ఫోకస్ పెట్టి భారీ స్థాయిలో గంజాయిని పట్టుకుంది. ఉప్పల్ మల్లాపూర్ హెచ్‌సిఎల్ ప్రాంతంలోని ఓ గోదాంలో 106 కిలోల గంజాయిని రూ. 10 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకుంది. పరారీలో ఉన్న అసలు నిందితుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. అందిన సమాచారం ఆధారంగా సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్, ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మల్లాపూర్ ప్రాంతంలోని హెచ్‌సిఎల్ గోదాం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి అక్రమ రవాణా గుట్టు రట్టయింది. ఒడిశా రాష్ట్రం నుంచి కారులో గంజాయి తరలించారని విచారణలో వెల్లడైంది.పట్టుబడిన వారి సమక్షంలోనే గోదాంలో తనిఖీ చేసిన అధికారులు 2 కిలోల చొప్పున 56 ప్యాకెట్లు, 1 కిలో చొప్పున 6 ప్యాకెట్లు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.10 లక్షలు ఉంటుందని అధికారులుఅంచనా వేశారు. అదనపు ఎక్సైజ్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి, రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ పి. దశరథ్ నేతృత్వం వహించారు. మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ఎఇఎస్ ముకుందరెడ్డి, ఉప్పల్ ఎస్‌హెచ్‌ఓ బి. ఓంకార్, డీటీఎఫ్ సీఐ భరత్ భూషన్, ఎస్సైలు నరేశ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు ఆకస్మిక తనిఖీలలో పాల్గొన్నారు. ఒరిస్సా కు చెందిన రాంబాబు కర్నూల్ అలియాస్ రాము పరారీలో ఉండగా ఘట్కేసర్ కు చెందిన కట్ల వివేక్ రెడ్డి (35), మేడిపల్లి ప్రాంతానికి చెందిన దగ్గుమల్లి మధు కిరణ్ (34) లను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ కేవలం రూ.50 వేల కమీషన్ కోసం మధ్యలో వెళ్లి ఎక్సైజ్ అధికారులకు చిక్కడం గమనార్హం.